క్లుప్తంగా

మాజీ ఉప రాష్ట్రపతిని కలిసిన నాయకులు



శాంతినగర్: మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో శాంతినగర్‌కు చెందిన రైతుసంఘం నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు పూర్ణచందర్‌రావు, శ్రీనివాస్‌చౌదరి, చాణిక్య, భరత్‌చంద్రలు పాల్గొన్నారు.

నర్సరీల పరిశీలన

మల్దకల్: ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలను పెంచాలని ఎంపీఓ ప్రవీణ్‌కుమార్ రెడ్డి నిర్వాహకులకు సూచించారు. శుక్రవారం మండలంలోని బిజ్వారం, దాసర్‌పల్లి, మేకలసోంపల్లి గ్రామాల్లోని నర్సరీలను ఆయన పరిశీలించారు. మొక్కలు బతికేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, టెక్నికల్ అసిస్టెంట్, నర్సరీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శులకు సంఘీభావం

శాంతినగర్: వడ్డేపల్లి పుర పరిధిలోని శాంతినగర్‌లో 15 రోజులుగా సమ్మె చేస్తున్న కార్యదర్శులకు పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హలీంపాషా, ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి జమ్మిచేడు కార్తీక్‌లు శుక్రవారం సంఘీభావం తెలిపారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పంచాయతి కార్యదర్శులు చేపడుతున్న న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కార్యదర్శుల సమ్మెలతో గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించిందన్నారు. ప్రభుత్వం వైఖరి మార్చుకోకపోతే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంచాయతీ కార్యదర్శులతో చర్చలు జరపాలని కోరారు.

మాంటిస్సోరి విద్యార్థుల ప్రభంజనం



సాహితీ 489/500

అలంపూర్: పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో విద్యార్థులు శుక్రవారం విడుదలైన సీబీఎస్ఈ పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. 268 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 100 శాతం ఉత్తీర్ణులయ్యారు. విద్యార్థి సాహితీ 489/500 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచింది. స్టేట్ సిలబస్‌లో పదో తరగతి ఫలితాల్లో 112 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ నాగలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ రవి ప్రకాష్, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

'సరస్వతి' విద్యార్థుల ప్రతిభ



అక్షిత్ కుమార్(ఫైల్)



విజ్జి (ఫైల్)

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండల జోని ఎర్రవల్లి సరస్వతి పాఠశాలకు చెందిన విద్యార్థులు శుక్రవారం విడుదలైన సీబీఎస్ఈ పదో తరగతి ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన అక్షిత్‌కుమార్ 482/500, విజ్జి 480, అంజి 475, సాహితీ 474 మార్కులతో ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా విద్యార్థులను కరస్పాండెంట్ గోవర్ధన్‌రెడ్డి, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సాయం



గద్వాల రూరల్: ఆపదలో ఉన్నవారికి చేయూతనిస్తూ సోషల్ రెస్పాన్సిబుల్ సంస్థ అండగా నిలిచారు. శుక్రవారం గద్వాల పట్టణంలో చెనుగోనిపల్లికి చెందిన మోదిన్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న సంస్థ ప్రతినిధులు మెరుగైన చికిత్స కోసం రూ.32వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు వెంకట్‌రాముడు, నాగరాజు, పరమేష్, రాము, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వీఓఏల సమ్మె

గట్టు: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వీఓఏలు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల మహిళా సమాఖ్య ఎదుట వీఓఏలు నిరసనను కొనసాగించారు. వీఓఏలు చేస్తున్న ఆందోళన 26వ రోజుకు చేరుకుంది. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, రూ.10 లక్షల ప్రమాద బీమా కల్పించాలని, గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఓఏలు సురేష్, వీరేష్‌గౌడ్, మహాదేవ్‌గౌడ్, నాగరాజు, భాస్కర్, తిరుమలేష్, ప్రకాష్, మునేశ్వరి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని నిరసన



గద్వాలలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న వీఆర్ఏలు



గట్టులో సమ్మె చేస్తున్న గ్రామ సేవకులు



ధరూరులో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న వీఆర్ఏలు

గద్వాల రూరల్: జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు ధర్నా చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని గద్వాల తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు అందజేశారు. రాము, వెంకటేష్, పాల్గొన్నారు.

మల్దకల్: సీఎం కేసీఆర్ వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆ సంఘం మండల నాయకుడు లక్ష్మన్న డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో వీఆర్ఏలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో వీఆర్ఏలు నర్సింహులు, వినోద్, కృష్ణ, వెంకటన్న, వీరన్న, హనుమంతు, మల్దకల్, తిమ్మప్ప, సత్యమ్మ, జయమ్మ, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

కేటీదొడ్డి: ముఖ్యమంత్రి కేసీఆర్ వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాటం కొనసాగిస్తామని వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు నర్సింహులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహించారు. అర్హత కలిగిన వీఆర్ఏల అందరికి ప్రమోషన్లు, 55 సంవత్సరాలు పై బడిన వారి వారసులకు ఉద్యోగాలు, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

గట్టు: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట గ్రామసేవకులు విధులను బహిష్కరించి ఆందోళన చేపట్టారు. 2020లో సీఎం కేసీఆర్ వీఆర్ఏలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని వీఆర్ఏలు డిమాండ్ చేశారు.

మానవపాడు: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఎదుట వీఆర్ఏలు ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా జేఏసీ కన్వీనర్ కుర్వ గోవిందు వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పరుశరాముడు, నరసింహ, పాల్గొన్నారు.

ధరూరు: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు నల్ల బ్యాడ్జీలు ధరించి శుక్రవారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు గోవిందు, ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, కార్యదర్శి రఘుపతి, కోశాధికారి తిమ్మప్ప, ఉమ, సుజాత పాల్గొన్నారు.



మల్దకల్‌లో నల్ల బ్యాడ్జీలు ధరించి సమ్మెలో కూర్చున్న వీఆర్ఏలు



మానవపాడు తహసీల్దార్ ఎదుట..



కేటీదొడ్డి తహసీల్దార్ కార్యాలయం ఎదుట..

అంధత్వ నివారణే లక్ష్యం



గంగన్‌పల్లిలో కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీపీ మనోరమ



మల్దకల్‌లోని దాసర్‌పల్లిలో..



గట్టులోని తప్పెట్లమొర్సులో..

కేటీదొడ్డి: అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ మనోరమ అన్నారు. శుక్రవారం మండలంలోని గంగన్‌పల్లిలో కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. మొత్తం 143 మంది కంటి పరీక్షలు నిర్వహించగా 48 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. 62 మందికి కంటి అద్దాల కోసం ప్రతిపాదనలు పంపినట్లు వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ నర్మద, సాయి కిరణ్, సౌరమ్మ, ఎంపీఓ సయ్యద్‌ఖాన్, సర్పంచ్ గోవిందమ్మ, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, నాయకులు చక్రధర్, లక్ష్మీరెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గట్టు: మండలంలోని తప్పెట్లమొర్సు, బల్గెర, వాయిల్‌కుంటతండాల్లో కంటి వెలుగు శిబిరాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం మూడు గ్రామాల్లో 405 మందికి కంటి పరీక్షలను నిర్వహించగా, 19 మందికి కంటి అద్దాలను పంపిణీ, 24మందికి కంటి అద్దాల కోసం ప్రతి పాదనలు పంపినట్లు వైద్యాధికారులు తెలిపారు. వైద్యాధికారులు తిమ్మప్ప, సాయిచరణ్, నర్మద, హెల్త్ సూపర్‌వైజర్లు స్వర్ణలత, బాలమ్మ, ఏఎన్‌ఎంలు రేష్మ, ఖేజీయా, భారతి, రావేల, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మానవపాడు: మండలంలోని కొర్విపాడులో శుక్రవారం ఐదో రోజు 154 మందికి కంటి పరీక్షలు, 9 మందికి కంటి అద్దాల పంపిణీ, 5 మందికి కంటి అద్దాల కోసం రెఫర్ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ యాకుబ్‌బాషా, చంద్రన్న, శ్రావణి, లక్ష్మీనారాయణ, రాణి, ఆశవర్కర్లు, పాల్గొన్నారు.

మల్దకల్: మండలంలోని దాసర్‌పల్లిలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని సర్పంచ్ భరత్‌కుమార్‌రెడ్డితో కలిసి శుక్రవారం జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీఓ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, డాక్టర్లు నవీన్‌కుమార్, స్వరూపరాణి, ఎంపీటీసీ సరోజమ్మ, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



రైతు సంబరాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గట్టు: రైతు సంక్షేమ ప్రభుత్వ ధ్యేయమని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఇందువాసి ఇంజమ్మవ్వ జాతర సందర్భంగా రైతు సంబరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న రైతుబీమా, రైతుబంధు పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం రంగంలో పెను మార్పులు చోటుచేసుకున్నాయన్నారు. ఇంజమ్మవ్వ ఆశీస్సులు గద్వాల నియోజకవర్గ ప్రజలపై ఎప్పుడూ ఉండాలని కోరుకునట్లు పేర్కొన్నారు. గ్రంథాలయాల సంస్థ జిల్లా చైర్మన్ జంబురామన్‌గౌడ్, సర్పంచ్ జీవమ్మ, బల్గెర సర్పంచ్ హనుమంతునాయుడు, నాయకులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే

మండల కేంద్రానికి చెందిన తిమ్మక్క, పల్లవిలు శుక్రవారం మాచర్లలో బంధువుల వివాహానికి హాజరై బంధువుల వ్యక్తితో కలిసి బైక్‌పై తిరిగి వస్తున్న క్రమంలో మార్గ మధ్యంలో మరో ద్విచక్ర వాహనం వారిని ఢీకొన్నది. ఈ ఘటనలో తిమ్మక్క, పల్లవికి గాయాలయ్యాయి. అదే సమయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మాచర్లకు వస్తున్నాడు. క్షతగాత్రులను చూసి ఆయన వాహనాన్ని ఆపి గాయాలతో ఇబ్బంది పడుతున్న వారిని ఎమ్మెల్యే వాహనంలో మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ఉదారత చాటుకున్నారు. గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స చేయాలని వైద్యులకు ఎమ్మెల్యే సూచించారు.

మల్దకల్: దళితులు ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కుర్తిరావల్‌చెరువులో దళిత బంధు ద్వారా మంజూరైన నిధులతో ఏర్పాటు చేసుకున్న కోళ్లఫారమ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎంపీపీ రాజారెడ్డి, జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు చేయించుకోవాలి



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఈఓ

ఎర్రవల్లి చౌరస్తా: మండలంలోని రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి భారత్ అన్నారు. శుక్రవారం మండలంలోని చాగాపురంలో రైతుల సమక్షంలో భూసార పరీక్షలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసార పరీక్ష చేయించుకోవడం ద్వారా నేల ఎంత సారవంతమైనదో తెలుస్తుందన్నారు. భూసారం తగ్గట్లుగా పంటలు సాగు చేసుకొని అధిక దిగుబడులు సాధించాలన్నారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడల నిర్వహణపై సమీక్ష



మానవపాడులో అధికారులతో చర్చిస్తున్న ఎంపీపీ అశోక్‌రెడ్డి

మానవపాడు: మండలకేంద్రంలో ఎంపీపీ అశోక్‌రెడ్డి అధ్యక్షతన సీఎం కప్ 2023 మండల స్థాయి క్రీడా పోటీల నిర్వహణపై శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామం నుండి ఆసక్తి గల యువత 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వారు అర్హులన్నారు. వివరాలకు సెల్: 7981214694 నంబర్‌ను సంప్రదించాలని ఈ నెల 14వ తేదీలోపు పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రమణరావు, డిప్యూటీ తహసీల్దార్ ధరణిషా, ఎస్ఐ సంతోష్ గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరుల పాల్గొన్నారు.

రాజోళి: సీఎం కప్ 2023 క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు పీఈటీల వద్ద జట్ల పేర్లు నమోదుచేసుకోవాలని ఎంపీడీఓ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15 నుంచి 17 వరకు మండలస్థాయి వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న క్రీడా పోటీలకు అన్ని ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు.

గట్టు: ఈ నెల 15 నుంచి 17 వరకు సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ చెన్నయ్య శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు తమ టీం పేర్లను 14లోపు మండల పరిషత్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. వివరాలకు 8897167163, 9703500749కు సంప్రదించాలని కోరారు.

ఎర్రవల్లి చౌరస్తా: సీఎం కప్ 2023 క్రీడా పోటీల్లో పాల్గొనే వారు ఈ నెల 15వ తేదీలోపు పేర్లను నమోదు చేసుకోవాలని ఎంపీడీఓ రాఘవ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉండవెల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీఓ సీఎం కప్ నిర్వహణపై శుక్రవారం ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కమిటీని ఏర్పాటు చేశారు. చైర్మన్‌గా ఎంపీపీ బీసమ్మ, వైస్ ఎంపీపీ దేవన్న, మెంబర్ ఆఫ్ కన్వీనర్‌గా ఎంపీడీఓ, డీటీలను నియమించారు. మెంబర్లుగా పంచాయతీ కార్యదర్శులను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పీఈటీలు, పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన



చెక్కు అందజేస్తున్న బ్యాంక్ మేనేజర్ విశాల్

కేటీదొడ్డి: కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని ఏపీజీవీబీ బ్రాంచ్ మేనేజర్ విశాల్ అన్నారు. శుక్రవారం ఏపీజీవీబీ ధరూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో శుక్రవారం నాబార్డ్ వారి సౌజన్యంతో మండలంలోని కొండాపురంలో జన సురక్షపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ సేవలను గ్రామస్తులకు వివరించారు. సామాజిక భద్రత పథకాలు అయిన ప్రధానమంత్రి జీవన జ్యోతి, సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్, ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం కొండాపురం గ్రామానికి చెందిన పద్మమ్మ మృతి చెందడంతో పీఎంజేజేవై ద్వారా మంజూరైన రూ. 2 లక్షల బీమా చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఫీల్డ్ ఆఫీసర్ కిశోర్, హుస్సేన్, క్యాషియర్ హనుమంతు నాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పరామర్శ



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి

రాజోళి: మండలంలోని పెద్ద ధన్వాడ గ్రామానికి చెందిన సర్పంచ్ మార్తమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి శుక్రవారం గ్రామానికి చేరుకొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మాజీ గ్రంథాలయ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్‌రెడ్డి, అయిజ మున్సిపల్ చైర్మన్ చిన్నదేవన్న, మానవపాడు ఎంపీపీ అశోక్ రెడ్డి, మాబిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నిబంధనల మేరకు ఉపాధి పనులు



వేములలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీఓ రాఘవ

ఎర్రవల్లిచౌరస్తా: ప్రతి గ్రామంలో నిబంధనల మేరకు ఉపాధి హామీ పనులు చేయించాలని ఎంపీడీఓ రాఘవ సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఇటిక్యాల మండలంలోని వేములలో ఉపాధి కూలీలు చేస్తున్న భూమి చదును పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనికి హాజరైన ప్రతి కూలీకి కూడా మస్టర్‌లో తప్పకుండా హాజరు వేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దిలీప్‌కుమార్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ చిట్టెమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్సే..



మాట్లాడుతున్న సంపత్ కుమార్

ఉండవెల్లి: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగిస్తుందని మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. రైతులు సమస్యలు పరిష్కరించకుండా జిల్లాలో వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ఎందుకు పర్యటించారని ప్రశ్నించారు. మొక్కజొన్న, వరి రైతుల సమస్యలు పట్టించుకోకుండా పర్యటించడం సిగ్గుచేటన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులు పడుతుంటే మంత్రులు తూతూ మంత్రంగా చర్యలు తీసుకోవడం సరికాదన్నారు. శాఖ పరంగా పర్యవేక్షించాల్సిన మంత్రి విద్యుత్ కార్యాలయాన్ని ప్రారంభించి తిరుగుపయనం కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను ఆదుకోవడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమయ్యిందని విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్, జిల్లా జనరల్ సెక్రెటరీ అలెగ్జాండర్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు కిఫాయత్, సర్పంచ్‌లు నరేంద్ర నాయుడు, నాగేష్, మండల అధ్యక్షుడు గోపాల్, నాయకులు రమేష్, నయీం, నాగరాజు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

కేటీదొడ్డి: రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని ఎంపీపీ మనోరమ అన్నారు. శుక్రవారం మండలంలోని గంగన్‌పల్లిలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రల్లోనే విక్రయించాలన్నారు. ఏ గేడు ధాన్యానికి రూ.2060, బీ గ్రేడ్ ధాన్యానికి రూ.2040 మద్దతు ధర ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఏఈఓ లావణ్య, సీసీ పరుష, నాయకులు చక్రధర్, గోవిందురెడ్డి, బాలప్ప పాల్గొన్నారు.

నేటి నుంచి కబడ్డీ పోటీలు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న స్వాములు

అయిజ: పట్టణంలోని కొత్తబస్టాండ్ వెనుక గోకారమయ్య కట్ట మైదానంలో ఈనెల 13, 14 తేదీలలో నిర్వహించే జూనియర్ కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలని ఆర్గనైజింగ్ కన్వీనర్ సోలపోగుల స్వాములు కోరారు. శుక్రవారం ఏర్పాట్లను ఆయన పరిశీలించి మాట్లాడారు. జూనియర్ కబడ్డీ పోటీలకు 70 జట్లు నమోదు చేసుకున్నాయన్నారు. ముఖ్య అతిథిగా స్వేరోస్ నెట్‌వర్క్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరై ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ కరుణాకర్, బీసన్న, రాజేష్ ఖన్నా దుబ్బన్న, నాయకులు హనుమన్న, రవి, ధనుంజయ, బుడ్డన్న, దుబ్బన్న, శశివర్మ, విజయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

చెక్ డ్యామ్ పనులు పరిశీలన

మానవపాడు: మండలంలోని మద్దూరులో శుక్రవారం చెక్ డ్యామ్ నిర్మాణ పనులను మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఆర్ ఈజీఎస్ ద్వారా చెక్ డ్యామ్ నిర్మాణ పనులను నిర్మించాలని తెలిపారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్‌లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి దరఖాస్తులు అందజేయాలి

గట్టు: కల్యాణలక్ష్మి పథకానికి సంబంధించిన దరఖాస్తులు ఈనెల 15వ తేదీలోగా కార్యాలయంలో సమర్పించాలని తహసీల్దార్ జుబేర్ అహ్మద్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సరైన పత్రాలు జత ఇవ్వాలని కోరారు. అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

వైద్య సిబ్బంది నిర్లక్ష్యంపై వినతి

మానవపాడు: విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం బాధితులు శుక్రవారం ఆరోగ్య కేంద్రం ముందు ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. అంతకుముందు డాక్టర్ ఇర్షాద్‌కు, డిప్యూటీ తహసీల్దార్ ధరణిషా వినతిపత్రం అందించారు. గర్భిణీ ఎండీ అరిఫా ఐరన్ ఇంజక్షన్, గ్లూకోజ్ కోసం పీహెచ్‌సీకి వెళ్తే నిర్లక్ష్యంగా వ్యవహరించారని బాధిత కుటుంబ సభ్యులు వాపోయారు. ఈ ఘటనపై డాక్టర్ ఇర్షాద్ వివరణ కోరగా స్టాఫ్‌నర్స్ యాదమ్మ, కాంట్రాక్ట్ స్వీపర్ గోకరమ్మలకు నోటీసులు అందించామని వీరిపై డీఎంహెచ్‌ఓకు ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు.



నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

మానవపాడు: నిబంధనలు మేరకు నకిలీ విత్తనాలు, ఎరువులపై విక్రయించాలని, ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుటామని ఎస్ఐ సంతోష్, మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఫర్టిలైజర, విత్తన, ఎరువుల దుకాణాలను వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను సరాఫరా చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సిబ్బంది, షాపుల యాజమానులు తదితరులు పాల్గొన్నారు.

రూ.5లక్షల చెక్కు అందజేత

పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండలంలోని తాటిపాములలో సోమవారం వీరసముద్రం చెరువు ప్రమాదంలో మరణించిన చిన్నారుల కుటుంబ సభ్యులు కురుమన్నకు శుక్రవారం ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.5 లక్షల చెక్కును తహసీల్దార్ మురళి, సర్పంచ్ సత్యంయాదవ్ అందజేశారు.

దర్గాను సందర్శించిన జెడ్పీ చైర్ పర్సన్



గద్వాల రూరల్: పట్టణ పరిధిలోని దౌల్‌సాబ్ దర్గాను శుక్రవారం జెడ్పీ చైర్‌పర్సన్ సరిత సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆమె వెంట నాయకులు హనుమంతురెడ్డి, ఇమ్మనియేలు, కురవ పల్లయ్య, గణేష్ పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి ఒకరికి గాయాలు

మానవపాడు: మండల కేంద్రంలో బైక్ అదుపుతప్పి ఒకరికి గాయాలైన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం కర్నూల్ జిల్లాకు చెందిన ఇస్మాయిల్ పనినిమిత్తం హైదరాబాద్ వెళ్తుండగా జల్లాపురం శివారులో బైక్ అదుపుతప్పి గాయపడ్డాడు. స్థానికులు గమనించి వెంటనే హైవే అంబులెన్స్‌లో కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

గోదాముల తనిఖీ

అలంపూర్: పట్టణంలోని సహజ క్రాప్ సైన్స్ యూనిట్ గోదామును శుక్రవారం టాస్క్‌ఫోర్స్, వ్యవసాయ శాఖ అధికారులు తనఖీలు నిర్వహించారు. సహజ క్రాప్ సైన్స్ గోదాముల్లో వరి, మొక్కజొన్న ధాన్యాల ప్రాసెసింగ్ జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. బిల్లులు, రిజిస్టర్ తప్పనిసరిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏఓ సురేఖ, టాస్క్‌ఫోర్స్ ఏఓ నాగేశ్వర్ రావు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు